స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

స్నిక్ గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్ అధ్వర్యంలో శుక్రవారం గొల్లవిల్లి పంచాయతీ వాడపుంత ఎంపిపి పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగులు, నోట్ పుస్తకాలను అంద జేశారు. వారు మాట్లా డుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టుదలతో ... కార్యక్రమంలో గ్రామ పెద్దలు చప్పిడి దుర్గారావు, నాగారావు అర్జునరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, బదుగు గణేష్, హెచ్ఎం ఆర్..మల్లేశ్వర రావు, డీలర్ మానే సత్యనారాయణ, స్నిక్ ఉద్యోగులు వి.రాజేశ్వర్ రెడ్డి, సాయిదుర్గ వరప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అందజేసిన బ్యాగ్‌లు, పుస్తకాలు

వాడవాడలా తిరంగా పండగ

ప్రజాశక్తి - యంత్రాంగం

డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శుక్రవారం వాడవాడలా తిరంగా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 79 స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమలాపురం : స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను త్యాగాలను నేటి యువత స్ఫూర్తిదాయ కంగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడి యం నందు 79వ స్వాతం త్ర్య దినోత్సవాన్ని జిల్లాస్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ పేరేడ్ కవాతు గౌరవ వందనం స్వీ కరించారు. తదుపరి పోలీస్ బలగాలు ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థుల, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా వివిధ రంగాల్లో సాధిం చిన ప్రగతిని మంత్రి వివరించారు. అనంతరం 74 ప్రభుత్వ, ప్రయివేటు విభాగాలలో విధి నిర్వ హణలో ఉత్తమ సేవలు అందించిన సుమారు 340 మందికి ప్రశంసా పత్రాలను మంత్రి సుభాష్, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జెసి టి.నిషాంతి, ఎస్‌పి బి.కృష్ణారావు, డిఆర్ఒ కొత్త మాధవి, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, డి.అఖిల, బహూకరించారు. కార్యక్ర మంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఎఒ కడలి కాశీ విశ్వేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపేట:** కాపు కళ్యాణ మండపం వద్ద, కొత్తపేట ఆర్‌డిఒ, డిఎస్‌పి, తహశీల్దార్ కార్యాలయాలు, మండల మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, స్కూల్స్ వద్ద సంబంధిత అధికారులు, ప్రముఖులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్, డిఎస్‌పి సుంకర మురళీమోహన్ ఆయా కార్యాల యాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది, కాంతి భారతీ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కోలా గంగా భవాని, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ టి.సుభాష్, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ జ్వాలా సాగర్, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ మోహన కుమార్, సామాజిక ఆసుపత్రి వద్ద డాక్టర్ శశి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఉప అగ్నిమాపక కేంద్రం, పోస్ట్ కార్యాలయం, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ కోర్టు, బ్యాంకుల వద్దజాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** మండలంలోని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. **కాట్రేనికోన :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, బ్యాంకు కార్యాలయాలు వద్ద ఆయా సంబంధ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. **రావులపాలెం:** మండలంలో కళాశాలలు, వివిధ పాఠశాల లు,ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. మండల పరిధి పొడగట్లపల్లి జెడ్పి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషుకుమార్ అధ్యక్షతన ఎస్ ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన 36 మంది విద్యార్థులకు రిటైర్డ్ హెచ్ ఎం అల్లూరి గోపాలరాజు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఉపాధ్యాయులు మెరిట్ విద్యార్థులకు బహుమతులు నగదు అందజేశారు. గ్రామ పెద్దలు అల్లూరి రామకృష్ణం రాజు, గోపిశెట్టి సత్తిపండు, గంధం అన్నవరం, వీటి రాంబాబు, జనిపిరెడ్డి కేశవరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద ఆర్‌డిఒ దేవరకొండ అఖిల జాతీయ పతాక ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జీవి రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యత సమగ్రతకై మన దేశ బలమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్మిన్ సిహెచ్.శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొ న్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంపన నాగమణి ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. జెడ్పిటిసి సభ్యులు ఒలిటిని వరలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు ఎస్.శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎ.నాగరాజు, మండల విద్యాశాఖాధికారి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం, పిహెచ్‌సి ల వద్ద ఎంపిపి దంగేటి వీర లక్ష్మి జానకి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయంలో జడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, వైసిపి గ్రామ కార్యదర్శి దంగేటి రాంబాబు, సహకార సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్, ఎంపిడిఒ భూపతిరాజు తులసి కృష్ణ, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, ఎంఇఒ. సత్తి సత్య కృష్ణ, వైద్యాధికారులు డాక్టర్ ఎల్.నాగార్జున, డాక్టర్ విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ విఎస్.దివాకర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ సిహెచ్.రాజేష్ ఆయా పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. **మండపేట:** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కమిషనర్ టివి.రంగారావు, వైస్ చైర్‌పర్సన్ పిల్లి గణేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, డి ఇ శ్రీనివాస్, మెప్మా సిఎంఎం సుజాత, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి తదితరులు పాల్గొన్నారు. తాపేశ్వరం జీసస్ క్రైస్ట్ గ్లోరీ చర్చ్ లో ఆల్ ఇండియా బిషప్ అండ్ పాస్టర్స్ ఫెలోషిప్ జాతీయ ప్రధాన కార్యదర్శి బిషప్ డేనియల్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన ఆగస్టు 15 వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. మండపేట ఎం పి ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత, వల్లూరి చిన్నారావు పాల్గొన్నారు. స్కూల్ చిత్రలేఖనం ఉపాధ్యాయులు సౌధ ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆకృతి చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దేవళ్ళ సాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల పరిధి 18 గ్రామాల్లో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించారు. చెముడులంక ఎస్‌టిఎస్‌ఎన్ఎమ్ జడ్‌పి హైస్కూల్లో హెచ్ఎం శివరాం కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కూటమి నేతలు నాగిరెడ్డి వెంకటరత్నం, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి సత్యానందం, కొత్తపల్లి రాంబాబు, గుండుమల్ల రాంబాబు, సిరంగుల సతీష్, అడబాల వీర్రాజు, తిరణాతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** ఆగస్టు 15 వేడుకలు మండలంలోని గ్రామాలలో నిర్వహించారు. వాడపల్లి స్వాతంత్ర్య సమరయోధుల స్తూపం వద్ద ఎంఎల్‌ఎ బండారు సత్యనారాయణ రావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ వద్ద ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట్రామన్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్. రాము, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ టి.రాజేశ్వరరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. **అంబాజీపేట:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎవిఎల్.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ బి.చినబాబు, మాచవరం పంచాయతీ వద్ద సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, పోలీస్టేషన్ వద్ద ఎస్ఐ కె.చిరంజీవి, అంబాజీపేట సొసైటీ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ అరిగెల సూరిబాబు, ఎఎంసి కార్యాలయం వద్ద చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వెలుగు కార్యాలయం వద్ద అధ్యక్షురాలు, విఒఎలు, మండల పరిధిలో 16 పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, జడ్‌పి, ఎంపిపి స్కూల్స్ వద్ద హైస్కూల్ హెచ్ఎంల ఆధ్వర్యంలో స్కూల్స్‌చైర్మన్‌లు, సొసైటీల వద్ద సిఇఒల ఆధ్వర్యంలో ఆయా సొసైటీ ఛైర్‌పర్సన్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. **రాజోలు:** మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహిం చారు. ప్రముఖ ఎన్ఆర్ఐ డాక్టర్ యెనుమల వెంకట పతి రాజా, ఇటీవల బివి.బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ గ్రహీత పీతల రాజశేఖర్, మలికిపురం రోటరీ అధ్యక్షుడు జి.ఫిలిప్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదట విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల కరెస్పాండంట్ పివివి.వర ప్రసాద్ ప్రసంగించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్ఆర్ఐ డాక్టర్ యెనుమల వెంకట పతి రాజా సేవలను అభినందించారు. గౌరవ డాక్టరేట్‌కు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రముఖులను సన్మానిం చారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు గెడ్డం పేర్రాజు, గుబ్బల బాబ్జి, నల్లి శివ కుమార్, మధు రాజు, సంపత్ కుమార్, గొల్ల జేసు రత్నం, బోనం రాజు, బోళ్ల వెంకట రమణ, నక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఆగస్టు 15 వేడుకలకు ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, ప్రభుత్వ శాసన సభ విప్, ముమ్మిడివరం ఎం.ఎల్.ఎ దాట్ల సుబ్బరాజు హాజరయ్యారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పాతఇంజరంలో హైస్కూల్‌లో జరిగిన ఆగస్టు 15 వేడుకలకు మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద హాజరయ్యారు. కార్యక్రమంలో సాగిరాజు సూరిబాబు, రాయపురెడ్డి స్వామినాయుడు, పిన్నమరాజు శివ, కాకర్లపూడి రాజేష్, చిక్కాల శ్రీనివాస్, పెంటా రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు :** రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఎంఎల్‌ఎ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయము వద్ద వైస్ ఎంపిపి భూపతిరాజు లక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ చైతన్య కుమార్, రెవిన్యూ కార్యాలయము వద్ద తహశీల్దార్ సునీల్ కుమార్, నగరం డిసిసి క్యాంప్ కార్యాలయం వద్ద డిసి సి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు, గోగన్నమఠం పిఎసిఎస్ వద్ద ఛైర్‌పర్సన్ సాగి వెంకట నరసింహారాజు, ఈదరాడ పిఎసిఎస్ వద్ద ఛైర్‌పర్సన్ బొలిసెట్టి జగదీష్, అప్పనపల్లి పిఎసిఎస్ వద్ద ఛైర్‌పర్సన్ కామిశెట్టి వెంకట్రావు, నగరం హై స్కూల్ వద్ద విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ జాలెం ఉమాపార్వతి లు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు మండల పరిధిలో అన్ని పంచాయతీల వద్ద ఆయా సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద విద్యా కమిటీ ఛైర్మన్‌లు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు ఈ కార్యక్రమాల్లో ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, డైరెక్టర్లు, కూటమి నాయకులు మొల్లేటి శ్రీనివాస్, జాలెం శ్రీనివాసరాజా, బోనం సత్య నాగేశ్వరరావు, కంకిపాటి నరసింహారావు,జనసేన వీర మహిళ బోనం రాజ్యలక్ష్మితది తరులు లు పాల్గొన్నారు **కపిలేశ్వరపురం:** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జి.రాజేంద్ర ప్రసాద్, ఆధ్వర్యంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి సూర్యనారాయణమూర్తి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాస్, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ ఎ.గజలక్ష్మి, వెలుగు మండల మహిళా సమీక్ష వద్ద ఎపిఎం కృష్ణకుమారి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ కిషోర్ కుమార్ జాతీయపతాకాలను ఆవిష్కరించి జండా వందనం చేశారు. స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.. పాఠశాలల వద్ద ఎస్ఎంసి ఛైర్మెన్లు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు, సహకార సొసైటీల వద్ద ఛైర్మన్లు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒతాతారావు, విజయ్ కుమార్, కార్యదర్శులు, ఉపాధ్యాయసిబ్బంది. విద్యార్థులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.



మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల



నగరం ఎఎంసి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ గిడ్డి



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్‌కుమార్



స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిల



అయినవిల్లి మండల కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ



పొడగట్లపల్లి లో హర్ ఘర్ తిరంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు



కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆగస్టు 15 వేడుకలు



వాడపల్లిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు



వేడుకల్లో పాల్గొన్న కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్



రామచంద్రపురంలో మోడరన్ కళాశాల వద్ద మాట్లాడుతున్న లయన్ జివి.రావు



చెముడులంక జడ్‌పి హైస్కూల్ ఉత్తమ విద్యార్థులతో నేతలు



ఉప్పలగుప్తం ఎంపిడిఒ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపిపి




ముమ్మిడివరంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ ప్రవీణ్‌కుమార్



అంబాజీపేట మండలపరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిపి

కార్టూ'నిజం'



స్త్రీ శక్తి పథకం ప్రారంభం



రామచంద్రపురంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్, పాల్గొన్న ఆర్‌డిఒ అఖిల

ప్రజాశక్తి - యంత్రాంగం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శుక్రవారం స్త్రీ శక్తి పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహిళలకు రాష్ట్రంలో ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని ప్రజాప్రతినిధులు తెలిపారు. వివరాలు ఇవి..

రామచంద్రపురం: ప్రభుత్వం సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగం గా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళ లకు ఉచిత ప్రయాణ సౌలభ్యం కల్పించిందని రాష్ట్ర కార్మిక శాఖామాత్యు లు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు శుక్రవారం రామచంద్రపురం డిపో పరిధిలో 47 బస్సులు 18 రూట్లలో 328 ట్రిప్పులు రోజువారీగా నిర్వహిస్తూ ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తారన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకునే మహిళలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసి అని తెలిపేందుకై ఆధార్ కార్డు. ఓటర్ ఐడీ కార్డు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపి ప్రయాణించవచ్చునన్నారు. మహిళలు నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులు మినహా రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ తదితర 5 కేటగిరి బస్సుల్లో ఎటువంటి ఛార్జీ లేకుండా ఉచితంగా ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించ వచ్చనీ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ దేవరకొండ అఖిల, డిపో మేనేజర్ భాస్కరరావు, అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం బాలికలు మహిళలు, ట్రాన్స్ జెండర్స్ సద్వినియోగం చేసుకోవాలని రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం రాజోలు డిపో ఆవరణలో స్త్రీ శక్తి ఉచిత బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంబించారు. కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మాజీ ఎంఎల్ఎ మానేపల్లి అయ్యాజీ వేమా, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్ద కాపు, దిరిశాల బాలాజీ, ఎంపిపిలు మేడిచర్ల సత్య వాణి, కడలి శ్రీదుర్గ, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, మోకా పార్వతి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం**: కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక విఘ్నాలయం సెంటర్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య కార్యక్రమాన్ని ఎంఎల్ఎ సుబ్బరాజు ప్రారంభించారు.కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, గుత్తుల సాయి, ఓగూరి భాగ్యశ్రీ,గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాసరావు, కుంచనపల్లి నారాయణ, టేకుమూడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు



ప్రారంభిస్తున్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేట: స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట బస్టాండ్ సెంటర్ లో కొబ్బరికాయలు కొట్టి పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్

స్కూల్‌కు సౌండ్ సిస్టమ్ బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

గుమ్మిలేరు ఎంపిపి ప్రాథమికోన్నత పాఠశాలకు స్థానిక గ్రామ పెద్దలు వారి బాలలైన గడగట్ల శ్రీశివాన్సిక, గడగట్ల శ్రవణ్ కుమార్, కోరా శృతి చౌదరి పేరున రూ.12వేల విలువచేసే సౌండ్ సిస్టం శుక్రవారం బహూకరించారు. హెచ్ఎం బి.రామయ్యచౌదరి మాట్లాడుతూ పాఠశాల నందు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, రోజు ఉదయం జరిగే ప్రతిజ్ఞ, ప్రార్థనకు ఈ సౌండ్ సిస్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఉత్తమ విద్యార్థులకు వారు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు ఈదల వీర్రాజు, రెడ్డి దుర్గాప్రసాద్, ముత్యాల వీర భాస్కరరావు, కోరా సత్యవేణి, రెడ్డి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..



గుమ్మిలేరు పాఠశాలకు సౌండ్ సిస్టం అందిస్తున్న దాతలు

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ తారకరామా కాలనీ శివారులో పేకాట శిబిరంపై పోలీస్ సిబ్బందితో దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ జి.నరేష్ శుక్రవారం తెలిపారు. వివరాలు ప్రకారం.. మండలంలో వివిధ ప్రదేశాలలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జొన్నాడ తారకరామా కాలనీ శివారులో ముందస్తు సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2700 స్వాధీనం చేసుకుని నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే వారిపైనా ఎపి గేమింగ్ యాక్ట్ పై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అత్యాచారం కేసులో హోం గార్డు అరెస్ట్

ప్రజాశక్తి -ముమ్మిడివరం

అత్యాచారం కేసులో హోం గార్డును శుక్రవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న బీర నాగరాజు హైవే మొబైల్‌లో వాహనంపై విధులు నిర్వహిస్తున్నాడు. అయితే నాగరాజు ముమ్మిడివరానికి చెందిన ఒక యువతితో పరిచయం పెంచుకొని ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. ఆమెతో పెళ్లికి నిరాకరించాడు. బాధితురాలు ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి నాగరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ జ్వాలా సాగర్ తెలిపారు.


బెలూన్లు ఎగరవేస్తున్న మంత్రి లక్ష్మీనారాయణన్, ఎంఎల్ఎ

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో పుదుచ్చేరి ప్రజా పనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణన్ ముఖ్య అతిథిగా వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్, ఎస్‌పి చింతా కోదండరామ్ శాంతి కపోతాలను, త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. పోలీసులు, హోమ్ గార్డులు, ఆయా పాఠశాలలకు చెందిన స్కౌట్ దళాలు భారీ కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐ నూకరాజుకు పోలీస్ సర్వీస్ మెడల్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం ఇచ్చే రాజీవ్ గాంధీ పోలీస్ ప్రతిభా సేవా పతకానికి యానాం పోలీస్ శాఖ ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు ఎంపికయ్యారు. శుక్రవారం పుదుచ్చేరిలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఎం రంగసామి చేతుల మీదుగా పోలీస్ సర్వీస్ మెడల్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా నూకరాజు ను పలువురు అభినందించారు.


గంగార్జునను సత్కరిస్తున్న సర్పంచ్ భవాని

కష్టపడితే లక్ష్యాలను సాధించొచ్చు

ప్రజాశకి-ప్రత్తిపాడు

క్రమశిక్షణతో కష్టపడితే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని అన్నారు. గామానికి చెందిన సుంకర గంగార్జున ఇటీవల కానిస్టేబుల్‌కు ఎంపిక కావడంతో గంగార్జునను సర్పంచ్ తుమ్మల భవాని, వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పన వెంకన్నబాబు, కొప్పన గంగారావు, రామకుర్తి రాజా, కొప్పన రాంబాబు, చింతపల్లి ఏసు, తిరగటి రాజా పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో సుమారు 2000 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పూజలకు సంబంధించి పూజా సామాగ్రి దేవస్థానం వారు ఉచితంగా అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఇఒ వడ్డి శ్రీనివాసరావు, అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెట్టింటి నారాయణాచార్యులు, తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలకు 6వేల మంది మహిళలు


ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతాలకు 6000 మంది మహిళలు హాజరైనట్లు కార్యనిర్వాహణాధికారి అల్లు వెంకట దుర్గ భవాని తెలిపారు. మహిళలకు ఉచితంగా చీర, జాకెట్, వరలక్ష్మీ రూపు, ఇతర పూజ సామగ్రి దాతల సహకారంతో దేవస్థానం ఏర్పాటు చేసింది. పూజల అనంతరం యాత్రికులందరికీ స్వామివారి ఆలయంలో అన్న ప్రసాదం అందజేశారు.

సేవలకు సత్కారం...

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పలు విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు. ఆయా జిల్లాల్లో మంత్రులు, కలెక్టర్ల నుంచి వారు పురస్కారాలను స్వీకరించారు. అలాగే డివిజన్, మండల స్థాయిల్లోనూ ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు.





కాకినాడలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి నుంచి నుంచి అవార్డులు అందుకుంటున్న గ్రహీతలు వరుసగా కాకినాడ ఆర్‌డి మల్లిబాబు పెద్దాపురం ఆర్‌డిఒ శ్రీరమణి, యు.కొత్తపల్లి తహశీల్దార్ జి.చిన్నారావు, జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, వైద్యులు ప్రణీత్, ఆర్ అండ్ బి ఎఇ సాయికిరణ్, ఏలేశ్వరం విఆర్ఒ ఎ.కిశోర్, కత్తిపూడి ఎంవిఐ బి.శ్రీనివాస్, హెచ్ఎం ఆర్.సత్యవేణి, సాస్ డైరెక్టర్ యాళ్ల పద్మలత, అడబాల రత్న ప్రసాద్,





డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ మహేష్‌కుమార్, మంత్రి సుభాష్ నుంచి పురస్కారాలు అందుకుంటున్న అధికారులు వరుసగా... ఆలమూరు ఎంపిడిఒ రాజు, పి.గన్నవరం ఎడిఎ విజయ్‌కుమార్, డిటి సుబ్బరాజు, ఇఒ వీర్రాజు, మున్సిపల్ ఉద్యోగి బి.వీరన్నశానిటరీ ఇన్‌స్పెక్టర్ ముత్యాల సుబ్బరాజు, ఇన్‌స్ట్రక్టర్ నరసింహచంద్రకుమార్, వ్యవసాయ సహాయకురాలు స్పందన, కంప్యూటర్ ఆపరేటర్ సత్తిబాబు, ముమ్మిడివరం డిటి గోపాలకృష్ణ, కామనగరువు ఇఒరుద్రరాజు ఎస్ఎస్.సూరపురాజు, అక్కిరాజు చారిటబుల్ ట్రస్టు అధినేత లతేంద్రవర్మ,





తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, మంత్రి కందుల దుర్గేష్ నుంచి అవార్డులు అందుకుంటున్న చాగల్లు తహశీల్దార్ ఎం.మెరికమ్మ, ఉండ్రాజవరం తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ వివిఎస్.రామారావు, ఇఒ జివివి.సత్యనారాయణ, గోకవరం ఎపిఒ అప్పలరాజు, చాగల్లు డిటి శ్రావణ్‌కుమార్, గోపాలపురం ఎఎస్ఒ జోడా వెంకటేశ్వరరావు, కడియం ఎంపిడిఒ రమేష్, దేవరపల్లి తహశీల్దార్, ఎం.శ్రీనివాస్, పెరవలి ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు, ఆర్ఐ.పావని, బిక్కవోలు ఎంఎల్‌హెచ్‌పి మనీషా, నిడదవోలు జూనియర్ అసిస్టెంట్ సత్యప్రసాద్; సీనియర్ అసిస్టెంట్ కె.సాయిరామ్, ప్లానింగ్ సెక్రటరీ వెంకటసాయికుమార్

మరిడమ్మను దర్శించుకున్న తహశీల్దారు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మను శుక్రవారం తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఆమెకు దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు, ఆసాదులు ఆమెకు వేదాశీర్వచనాలతో అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వేద పండితులు ఐవి.ప్రసాద్ శర్మ, ఎన్‌వి అవధాని, శంకర్, ఆసాదులు రాయి నాని, రామచంద్ర ప్రసాద్, సిబ్బంది ఎస్.రమణ, జి క్రాంతి, వరహాలు, శివ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం పింఛను తొలగింపు వెంటనే ఉపసంహరించుకోవాలని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క కొత్త పింఛను మంజూరు చేయకుండా, అర్హత కలిగి ఉండి ఎన్నో ఏళ్లుగా పింఛన్లు పొందుతున్న పేదలపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా సుమారు 20 ఏళ్లుగా పింఛను పొందుతున్న వారి పింఛన్లు సైతం తొలగించడం అన్యాయం అన్నారు. వీటిలో వితంతు పింఛనుదార్లు ఉండటం గమనార్హం అన్నారు. పింఛను తొలగింపుకు విద్యుత్ బిల్లులు కారణంగా చూపడమే కాకుండా,ఇతరాత్ర కారణాలతో అర్హులైన చాలామందికి తల్లికి వందనం ఇవ్వకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పి ప్రజలను మోసం చేస్తుంది అని ఆరోపించారు. తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాడతామని ఆయన హెచ్చరించారు.


చెక్కులు అందుకున్న టెన్త్, ఇంటర్ విద్యార్థులు

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని ఆదుర్రుకు చెందిన గోకవరపు సత్యనారాయణమూర్తి, సీతామహాలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు దాతలు రూ.10,116 విరాళంగా అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు . వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, శ్రీ స్వామివారి చిత్రపటంను అందజేశారు.


దాతకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. మండల కేంద్రం ఆత్రేయపురం మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాల మరియు కళాశాల లో పదవ తరగతి లో అత్యధిక సాధించిన ఎం.గోవర్ధన్‌కు రూ. 5 వేలు, ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన బిహెచ్.ప్రియాంకకు రూ.10 వేలను డాక్టర్ ప్రముఖ హోంకాలాజిస్ట్ పి నారాయణ మూర్తి వారి పేరెంట్స్ పేరున ప్రోత్సాహాన్ని అందించారు కళాశాల కరస్పాండెంట్ ఎస్.రాజు మాట్లాడుతూ డాక్టర్ నారాయణ మూర్తి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థినులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి -కరప

కరప నక్కా సూర్య నారాయణ మూర్తి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం కూడా 1984-85 బ్యాచ్ తరుపున 10వ తరగతి స్కూల్ టాపర్స్ ముగ్గురు విద్యార్థునులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. శుక్రవారం హైస్కూల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం డి.రమ్యశ్రీ సత్యరత్నమణికి రూ.5000, ద్వితీయ స్థానం వచ్చిన ఎస్.తేజ దుర్గా భవానికి రూ.3000, తృతీయ స్థానం వచ్చిన కె.సంధ్యకు రూ.2000, విద్యార్థినులకు మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ద్వారా నగదు బహుమతి అందజేశారు. ఆకుల వెంకట శ్రీనివాస్, సలాది సుబ్బారావు, వత్సవాయి వెంకటపతిరాజు, డాక్టర్ శ్రీదేవి, నక్కా ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లిలో బ్యాటరీ కారులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం జెఎస్ఎన్.రాజు కన్‌స్ట్రక్షన్స్ అధినేత జంపన సూర్యనారాయణ రాజు రూ. 12 లక్షల విలువైన బ్యాటరీ కార్లను అందించారు. వీటిని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరరావుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, చిన్నారులకు ఈ బ్యాటరీ కార్లు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదన్నారు. బ్యాటరీ కార్లో దేవాలయం మాడవీధిలో చుట్టు ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, యువ నాయకులు బండారు సంజీవ్ నడిపారు.


బ్యాటరీ కారును నడుపుతున్న ఎంఎల్ఎ సత్యానందరావు

అనంతరం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఎంఎల్ఎకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కుసం పూడి రామకృష్ణంరాజు, ముదునూరి వెంకటరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యనందం, గణిశెట్టి వీరేష్, కొప్పిశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిహెచ్‌సికి ఫ్యాన్ల బహూకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

లూటుకుర్రు పిహెచ్‌సికి జడ్‌పిటిసి సభ్యుడు కసిరెడ్డి ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక వాసులు తాడి భాస్కర్ రావు సీత దంపతులు, దాకే నవీన్ ప్రశాంతి దంపతులు కలిసి రెండు వాల్ ఫ్యాన్లను శుక్రవారం వైద్యాధికారిణి డాక్టర్ కె.సత్యవతికి అందజేశారు. ఈ సందర్భంగా దాతల ఔదార్యాన్ని ఆమె అభినందించారు.



లూటుకుర్రు పిహెచ్‌సికి వాల్ ఫ్యాన్లు అందిస్తున్న దాతలు

16 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని కూనవరం గ్రామంలో బెల్ట్‌షాపులపై పోలీసులు దాడి చేసి 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మద్యం షాపులను ప్రభుత్వం మూసివేయించింది. ఈ నేపథ్యంలో బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్నట్లు ఎస్ఐకి సమాచారం వచ్చింది. దీంతో ఎస్ఐ సిబ్బందితో కలిసి కూనవరంలో దాడి చేశారు. ఈ దాడిలో 16 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.